## క్లుప్తంగా

### వెంకటాపురంలో తిరువీధి కార్యక్రమం



తిరువీధిలో మేలుకొలుపు సభ్యులు

లావేరు: వెంకటాపురం గ్రామంలో మేలుకొలుపు బృందం సభ్యులు తిరువీధి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామస్తులు పలువురు బృందంగా ఏర్పడి ధనుర్మాసం ప్రారంభం నుంచి సంక్రాంతి వరకూ మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం పూర్తి కావడంతో దేవుని చిత్రపటాలతో పురవీధుల్లో భక్తి పాటలు పాడుతూ తిరువీధి చేపట్టారు.

### వెల్లురాయిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' రేపు

రణస్థలం: వెల్లురాయి గ్రామ సచివాలయ పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల సచివాలయ కన్వీనర్ చిల్ల వెంకటరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సారథ్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో నాయకులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొనాలని కోరారు.

### నేటినుంచి మధుపాంలో దుర్గాదేవి యాత్ర



దుర్గాదేవి విగ్రహం

జి.సిగడాం: మధుపాం గ్రామంలోని దుర్గాదేవి యాత్ర మహోత్సవాలను మంగళవారం నుంచి నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ముక్కనుమ రోజున ప్రారంభమయ్యే జాతర మూడు రోజులు జరుగుతోంది. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

### దట్టంగా పొగమంచు



ఎచ్చెర్ల వద్ద హైవేని కమ్మేసిన మంచు

ఎచ్చెర్ల క్యాంపస్: దట్టంగా పొగమంచు కురుస్తోంది. ఉదయం తొమ్మిది గంటల వరకు మంచు కురుస్తుండడంతో జనం ఇబ్బంది పడుతున్నారు. పట్టపగలు కూడా లైట్లు వేసుకొని వాహనాలను నడుపుతున్నారు. కొంతమంది మంచు తగ్గేవరకూ వాహనాలను రోడ్ల పక్కన నిలిపేస్తున్నారు.

### అనాథ శవానికి అంత్యక్రియలు



అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బలగవీధికి చెందిన లత అనే మహిళ సోమవారం మృతి చెందింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు ఆధ్వర్యంలో దహన సంస్కారాలు నిర్వహించారు. ఆనాథ కావడంతో అంత్యక్రియలు నిర్వహించినట్లు జగన్మోహనరావు తెలిపారు. రెడ్‌క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

### రూ.50 వేల విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న దృశ్యం

గార: శ్రీకూర్మనాథాలయంలో నిత్యాన్నదాన పథకానికి శ్రీకాకుళం నగరానికి చెందిన డీఆర్ ఎస్ గంగ స్వామి రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని ఈఓ జి.గురునాథం, పాలకమండలి సభ్యుడు డబ్బీరు వాసుదేవ రావులకు సోమవారం అందజేశారు. స్థానాచార్యులు శ్రీభాష్యం పద్మనాభాచార్యులు, నర్సుబాబు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పరవశించెను..

పెద్ద పండుగతో పల్లెలు పరివశించిపోయాయి. ఆదివారం సంక్రాంతి..సోమవారం కనుమ పండుగను సంప్రదాయబద్ధంగా ప్రజలు జరుపుకున్నారు. డూడూ బసవన్నల సందడి.. హరిదాసుల కీర్తనలతో ఊరూరా ఉత్సవ శోభను సంతరించుకున్నాయి. జంగమయ్యకు దానధర్మాలు చేసి పెద్దలను గుర్తు చేసుకున్నారు. రంగవల్లికలతో వీధులు కలర్‌ఫుల్‌గా మారాయి. కొత్త దుస్తులు ధరించిన యువతీ యువకులు వీధుల్లో కేరింతలతో సందడి చేశారు. కనుమ నేపథ్యంలో రైతులు పశువులను అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు రంగురంగుల గాలిపటాలను ఎగురవేస్తూ మురిసిపోయారు. ఆడపిల్లలు..అల్లుళ్ల రాకపోకలతో ఇళ్లన్నీ కొత్త సొబగును సంతరించుకున్నాయి. గ్రామ కమిటీలు నిర్వహించిన వివిధ పోటీల్లో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



లావేరు: లక్ష్మీపురంలో గోవులకు పూజలు చేస్తున్న మహిళలు



అరసవల్లి: సూర్యనారాయణ స్వామి ఉత్సమూర్తులకు హారతినిస్తున్న ప్రధాన అర్చకులు శంకరశర్మ



అరసవల్లి: గోమాతకు పూజలు నిర్వహిస్తున్న ప్రధానార్చకులు శంకరశర్మ, తదితరులు



శ్రీకాకుళం కల్చరల్: సంతోషిమాత ఆలయంలో శివునికి అన్నాభిషేకం



గార: లంకపేటలో చిన్నారుల సందడి



అరసవల్లి: అనివెట్టి మండపంలో నాదస్వరార్చన



గార: కె.మత్స్యలేశంలో మహిళల ఫ్యాషన్ షో



శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోపూజ



శ్రీకాకుళం కల్చరల్: నారాయణ తిరుమలలో గోమాతకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



జి.సిగడాం: వాండ్రంగిలో బరువులాగే కోడెద్ల పోటీలో పాల్గొన్న సర్పంచ్ నాగరాజు, వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటరమణ

## వైభవంగా కర్పూరజ్యోతి దర్శనాలు



బలగలో ప్రత్యేక అలంకరణలో అయ్యప్పస్వామి



బలగలో కర్పూర జ్యోతితో ఊరేగింపు

శ్రీకాకుళం కల్చరల్: మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని, అలాగే శబరిమలలో జ్యోతి దర్శన సమయంలో పట్టణంలోని పలు అయ్యప్ప స్వామి దేవాలయాల్లో కర్పూర జ్యోతి దర్శనాలు ఏర్పాటు చేశారు. బలగ అయ్యప్ప స్వామి ఆలయంలో కర్పూర జ్యోతి దర్శనాలు ఆదివారం జరిగాయి. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో మణికంఠుని ఉత్సవ మూర్తిని పల్లకిలో ఉంచి ఆలయ పరిసరాలలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అయ్యప్పస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి దివ్యాలంకరణ దర్శనాన్ని భక్తులకు కల్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రెడ్డి చిరంజీవులు, దానేటి రాజారావు, తదితరులూ పాల్గొన్నారు.

**పడిపూజ**

పాతశ్రీకాకుళంలోని అయ్యప్ప దేవాలయంలో కర్పూరజ్యోతి దర్శనాలు, స్వామికి పడిపూజ చేశారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఎల్.నందికేశ్వరరావు పర్యవేక్షణలో ఆలయంలో ఉన్న 18 మెట్లకు కర్పూర జ్యోతులను వెలిగించారు. అనంతరం స్వామివారికి అష్టోత్తర శతనామాలతో పుష్పాభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలోగా పాల్గొన్నారు.



పాతశ్రీకాకుళంలోని అయ్యప్ప ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మెట్లకు కర్పూర దీపాలు

## సేవే దైవం



లావేరు: తామాడలో వస్త్రదానం చేస్తున్న మధుబాబు

లావేరు: సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో పలువురు సేవా కార్యక్రమాలు చేపట్టారు. తామాడ పంచాయతీ మాజీ సర్పంచ్ పాలిశెట్టి మధుబాబు సోమవారం 200 మంది పేదలకు దుస్తులు వితరణ చేశారు. ఏటా సంక్రాంతి సందర్భంగా వస్త్రదానం చేయడం ఆనవాయితీ అని మధుబాబు చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాలిశెట్టి ఉమ, డాక్టర్ పాలిశెట్టి సాయిరిషిత పాల్గొన్నారు.



రణస్థలం:జె.ఆర్.పురంలో దుస్తులు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ భుజంగరావు

రణస్థలం: జె.ఆర్.పురం పంచాయతీ పరిధి సీతంవలస గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, తిరుపతిపాలెం, సంచాం, కోష్ట, అర్జునవలస సర్పంచులు ఆకుల రవికుమార్, రెడ్డి రాము, షిషిణి చిన్నంనాయుడు, మీసాల లక్ష్మీరామునాయుడు, ఎచ్చెర్ల ఏఎంసీ వైస్ చైర్మన్ బస్వ దురుగుబాబు, రణస్థలంలో మేమున్నాం సేవా సంస్థ అధ్యక్షులు పచ్చిగుళ్ల సాయిరాం, మాజీ ఎంపీపీ డీజీఎం ఆనందరావు, దేరసాంలో వైఎస్సార్‌సీపీ నాయకుపు దన్నాన శ్రీనివాసరావులు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

### 22 నుంచి రాజశ్యామల అమ్మవారి ఉత్సవాలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని గుజరాతిపేటలో గల రాజరాజేశ్వరీ లలితా మహాత్రిపుర సుందరి దేవీ పీఠంలో రాజశ్యామల (మహాసరస్వతి) అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 22 నుంచి 30 వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు పీఠం ప్రతినిధులు పెంట రామచంద్రశేఖరశర్మ, వశిష్ఠశర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజూ పూజలు నిర్వహిస్తామన్నారు. 26న వసంత పంచమి సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకాలు, వస్త్రాలంకరణ సేవ, చిన్నారులకు అక్షరాభ్యాసాలు ఉంటాయన్నారు.

### క్రికెట్ పోటీ విజేత రణస్థలం



రణస్థలం జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న తహసీల్దార్ కిరణ్‌కుమార్

రణస్థలం: రణస్థలంలో సర్పంచ్ పిన్నింటి భానోజీనాయుడు ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలో విన్నర్‌గా రణస్థలం, రన్నర్‌గా నగరపాలెం జట్లు నిలిచాయి. రెండు రోజులు జరిగిన పోటీల్లో ఎనిమిది జట్లు తలపడ్డాయి. గెలుపొందిన జట్లకు షీల్డ్‌తో పాటు విన్నర్‌కు రూ. 11 వేలు, రన్నర్‌కు రూ. 6 వేలు నగదు బహుమతులన తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు.

### ట్రావెల్ బ్యాగ్ అందజేత



ట్రావెల్ బ్యాగ్ అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీలో వెంకటేశ్వర కళాశాలలో ఫార్మసీ చదువుతున్న విద్యార్థిని జాహ్నవి ఆదివారం ఎచ్చెర్ల నుంచి మెట్టూరుకు ప్రయాణం చేసింది. బస్సు శ్రీకాకుళం కాంప్లెక్స్‌కు వచ్చిన తర్వాత మెట్టూరు బస్సు ఎక్కుతూ తన ట్రావెల్ బ్యాగ్‌ను మరచిపోయి వెళ్లిపోయింది. ఆ సమయంలో విధులలో ఉన్న ఆర్టీసీ సెక్యూరిటీ కె.జనార్దనరావు గమనించి ట్రావెల్ బ్యాగ్‌ను ఆర్టీసీ విచారణ కేంద్రంలోని సిబ్బంది ద్వారా ఎస్.ఎం.శామ్యూల్‌కు అప్పగించారు. తర్వాత బ్యాగ్‌లో ఉన్న నంబర్‌కు ఫోన్ చేసి ట్రావెల్‌బ్యాగ్ మరచిపోయిన సంగతిని తెలిపారు. దీంతో అతను శ్రీకాకుళం ఒకటో డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న వై.కె.కుమార్‌కు ఆ బ్యాగ్‌ను అందజేయాలని కోరారు. ట్రావెల్ బ్యాగ్ స్వంతదారునితో మాట్లాడి ఆ బ్యాగ్‌ను మీరు చెప్పిన వ్యక్తికే అందజేస్తున్నామని చెప్పి అప్పగించారు.

## జన జాతర



జి.సిగడాం: అమ్మవారి దర్శనానికి బారులుదీరిన భక్తులు (ఇన్‌సెట్‌లో)పూజలందుకున్న పైడితల్లి అమ్మవారు

లావేరు: సంక్రాంతి సందర్భంగా పలు గ్రామాల్లో జాతర్లను నిర్వహించారు. అమ్మవార్ల దర్శనానికి వచ్చినవారితో పల్లెలు జనజాతరను తలపించాయి. గుర్రాలపాలెం గ్రామంలోని గురమ్మ పేరంటాలు జాతర మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. రెండో రోజైన సోమవారం పేరంటాలను భక్తులు అధికసంఖ్యలో దర్శించుకొని ఆఖండ దీపారాధన, భోనాలు, సహస్ర నామార్చనలు వంటి ప్రత్యేక పూజలు చేశారు. గుర్రాలపాలెం, పాతకుంకాం, కొత్తకుంకాం, పెదకొత్తపల్లి, కొత్తకోట, అదపాక, బెజ్జిపురం, వెంకటాపురం, గోవిందపురం పంచాయతీలకు చెందిన వారు గురమ్మ పేరంటాలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు కూడా పేరంటాలును దర్శించుకొని పూజలు చేశారు. ఉత్సవాల సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

**గెడ్డకంచరాంలో..**

జి.సిగడాం: గెడ్డకంచరాం గ్రామంలోని పైడితల్లిమ్మవారి జాతర మహోత్సవం వైభవంగా సోమవారం ప్రారంభమైంది. మూడు రోజులు జాతర జరగనుంది. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అవాంఛనీయం ఘటనలు జరగకుండా ఎస్సై సామంతుల రామారావు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

**వైభవంగా భద్రమహంకాళీ అమ్మవారి జాతర**

రణస్థలం: కోటపాలెంలోని భద్రమహంకాళీ అమ్మవారి జాతర ఉత్సవాలు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సారథ్యంలో ఘనంగా జరిగాయి. సంక్రాంతి, కనుమ రోజుల్లో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఢీ-10 డాన్స్ పోటీలు, శ్రీసాయి మ్యాజిక్ షోతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. కోటపాలెం సర్పంచ్ గొర్లె జగదీష్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, పాతర్లపల్లి సర్పంచ్ గొర్లె రాధకృష్ణ, నాయకులు లంకలపల్లి ప్రసాద్, చిల్ల వెంకటరెడ్డి, చౌదరి రాము పాల్గొన్నారు.

**వైభవంగా రంగనాథస్వామి యాత్ర**

జి.సిగడాం:మండల కేంద్రంలోని రంగనాథాస్వామి యాత్రమహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. కనుమ సందర్భంగా సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



లావేరు: గురమ్మ పేరంటాలకు పూజలు చేస్తున్న భక్తులు



రణస్థలం: అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



రణస్థలం: జాతరలో డ్యాన్స్ సందడి



యాత్రలో పాల్గొన్న భక్తజనం (ఇన్‌సెట్లో) రంగనాథస్వామి

## ఘనంగా కనుమ ఉత్సవం



ఊరేగింపుగా వెళ్తున్న శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి



తండ్యాలపేట ఆలయంలో శ్రీకూర్మనాథాలయ దేవతామూర్తులు

శ్రీకూర్మం పంచాయతీ తండ్యాలపేట అభయవరద వీరాంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా కనుమ ఉత్సవం జరిగింది. సోమవారం ఉదయం నుంచి ఆంజనేయునికి విశేష పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. సాయంత్రం శ్రీకూర్మనాథాలయం నుంచి స్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి, లక్ష్మణ సమేత సీతారామచంద్రులను పల్లకీల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తుల పాల్గొన్నారు. – గార